# ప్రభుత్వవిప్ శ్రీనివాస్ కలిసి న రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్

వేములవాడ,మే,19:ప్రజాజ్యోతి. వేములవాడ శాసనసభ్యులు ప్ర భుత్వ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన వేములవాడ రూ రల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోయినేని కరుణాకర్ నాపైన న మ్మకం ఉంచి నన్ను నియమించి నందుకు కాంగ్రెస్ పార్టీ బలో పే తం కోసం అహర్నిశలు కృషిచేస్తూ అన్నివిధాల కాంగ్రెస్ వర్గా లను కార్యకర్తలు నాయ కులను కార్యకర్తలను కలుపుకొని పోయి




ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

బుధవారం 19, మే 2026 www.prajajyothinews.com పేజీలు :10




# నైపుణ్యాభివృద్ధితో... ఎన్నో అవకాశాలు

- విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి
- ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలిలో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల కింద నైపుణ్యాభివృద్ధిపై ఐడీఓసీలో అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -19 (ప్రజాజ్యోతి) నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను

8లో.

## ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- 2026-27 సంవత్సరానికి 1150 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం
- 370 ఎకరాలకు రైతులు ముందుకు వచ్చి డీడీలు చెల్లింపు
- వచ్చే ఖరీఫ్ నాటికి మొక్కల సరఫరా, డ్రిప్ పనులు పూర్తి చేయాలి

5లో.



## ఫేక్ ఐడీలతో దొంగల ముఠాల సంచారం



- పీఎంజే దోపిడీతో హోటళ్లపై పోలీసుల ప్రత్యేక నిఘా
- కస్టమర్ల వివరాలను ముందే క్షుణ్ణంగా పరిశీలించాలి
- నకిలీ ఐడీలతో చెక్ఇన్ చేస్తే కేసులు ఖాయం
- అనుమానితులకు ఆశ్రయం ఇస్తే చర్యలు తప్పవు : సీపీ హెచ్చరిక

3లో.

## లోపరహిత ఓటరు జాబితాల తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



# సుందరయ్య స్ఫూర్తితో మతోన్మాదం పై మహత్తర పోరాటాలు నిర్మించాలి

## మచ్చలేని మహనీయుడు సుందరయ్య
## బోయినిపల్లి లో ఘనంగా సుందరయ్య వర్ధంతి
## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు



బోయినిపల్లి,మే19( ప్రజా జ్యోతి): బోయినిపల్లి మండలం బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పనిగట్టుకునిమత విద్వేషాలను పెంచుతుందని పేదల ఐక్యత కోసం సుందరయ్య స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు మంగళవారం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో డప్పు చప్పుళ్లతో సుందరయ్య చిత్రపటాలతో ప్రదర్శన నిర్వహించారు. మండల కేంద్రంలో సిపిఎం అరుణ పతాకాన్ని ఎగరవేశారు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మండల కేంద్రంలోని ఆర్ఎంపి పిఎంపి భవన్ లో సిపిఎం ఆధ్వర్యంలో కార్మిక వర్గ ఐక్యత సవాళ్లు కర్తవ్యాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు సిపిఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ త్యాగానికి నిలువెత్తు నిదర్శనం ఆదర్శాలలో ఎవరెస్టు శిఖరమైన దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి స్ఫూర్తితో నేటి తరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.. ఆదర్శవంతమైన విలువలతో రాజకీయాలు చేయడం కమ్యూనిస్టులకే సాధ్యమని దీనికి సుందరయ్య గారి జీవితమే ఆదర్శమని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా చిన్ననాటి నుండే పోరాటం చేసిన మహా నాయకుడిని అన్నారు. తెలంగాణలో భూస్వామ్య జమీందారీ రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం సాగించడంలో కీలకపాత్ర వహించారని, వ్యవసాయ కార్మికులకు కూలీ పెరగాలని, భూమి పంచాలని సంఘం పెట్టి కూలి భూమి పోరాటాలు చేశారని వారు అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం 29కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చి కార్మికుల పొట్టలు కొట్టి కార్పొరేట్ల బొజ్జలు నింపడానికి ప్రయత్నిస్తుందన్నారు మత విద్వేషాలే తప్ప మనుషుల బాగోగులు పట్టడం లేదన్నారు దళితులు గిరిజనులు బలహీన వర్గాలపై దాడులు పెంచడం ద్వారా బిజెపి తన పబ్బం గడుపుకుంటుందని చెప్పారు మతోన్మాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పేదలు కష్టజీవుల ఐక్యత సాధించడమే సుందరయ్యకు అర్పించే నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గురిజాల శ్రీధర్, అధ్యక్షులు బొల్లి ఆధామ్ రాజ్ సిపిఎం మండల నాయకులు రామంచ అశోక్, కుదుకల గిరిబాబు, కొత్తూరు నరసయ్య, అల్వాల అంజయ్య, ఎడపల్లి బాబు, బొజ్జ శ్రీను, అనుముల రవి, ఆవుల మల్లయ్య కోరెం మహేష్ రాజనర్సు పాటల గోపి, తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల మధ్య చాతల అవినాష్ జన్మదిన వేడుకలు



సుల్తానాబాద్, మే 19: (ప్రజా జ్యోతి) చాతల అవినాష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని వికాసం దివ్యాంగుల సెంటర్‌లో అవినాష్ తన జన్మదిన వేడుకలను దివ్యాంగుల మధ్య సాదాసీదాగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాతల శివ మాట్లాడుతూ, పుట్టినరోజు వేడుకలను హంగు ఆర్భాటాలకు దూరంగా నిర్వహించి, దివ్యాంగుల వంటి అమాయకుల మధ్య ఆనందాన్ని పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నారు. వేడుకల్లో భాగంగా చాతల అవినాష్ దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. పండ్లు స్వీకరించిన దివ్యాంగులు కరతాళధ్వనులతో హ్యాపీ బర్త్‌డే అంటూ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చాతల శివ, పూసల వేణు, దేశెట్టి రమేష్, సెంటర్ నిర్వాహకులు శ్రీనివాస్, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖపుణ్యక్షేత్రంలనుకుటుంబంతోదర్శనంచేచుకొన్నమునిసిపల్ చైర్మన్



వేములవాడ,మే,19:ప్రజాజ్యోతి. వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మంగళవారం జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్దకు చేరుకున్న మున్సిపల్ చైర్మన్ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ఆయా దేవస్థానాల అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ?ముందుగా ధర్మపురి క్షేత్రంలో లక్ష్మీనరసింహస్వామి వారికి, ఆ తర్వాత కొండగట్టులో అంజన్న స్వామి వారికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. ఈ సందర్భంగా స్వామివార్లకు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు వారికి వేదాశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను, శేషవస్త్రాలను అందజేశారు. ?దర్శనానంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వేములవాడ పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. రాబోయే కాలంలో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పచ్చని పంటలతో, వ్యాపార వాణిజ్య రంగాలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరి జీవితాల్లో సంతోషం నిండాలని స్వామివార్లను వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

## నూతనకాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడును సన్మానించిన కాంగ్రెస్ కౌన్సిల్లర్లు



వేములవాడ,మే,19:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా నూతన ముగా నియమితులు అయినా తుమ్ మధును అయన స్వగృ హంలో మునిసిపల్ కౌన్సిల్లర్లు ఘనముగా సన్మానం చేశారు వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గా తూమ్ మధను నియమించి నందుకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమం లో వేములవాడ పట్టణ మున్సిపల్ చైరన్ పుల్కాం రాజు , వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు ఇప్పపూల అజ య్, కొండా శేఖర్ అన్నారం శ్రీని వాస్ కోఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నా యకులు సంఘ స్వామి యాద వ్ ఫిర్ మొహ్మద్ కాంగ్రెస్ నాయ కులు పాలుగొన్నారు

## సదిశ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్ ఉచిత విద్య



చొప్పదండి, మే 19 (ప్రజాజ్యోతి): సదిశ స్వచ్ఛంద సంస్థ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గత డిసెంబర్ లో నిర్వహించిన గణిత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 34 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారిని కరీంనగర్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ లో చేర్పించినట్లు సంస్థ నిర్వాహకులు ద్యావ నవీన్ రెడ్డి, గజ్జల ప్రవీణ్ తెలిపారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల ఉచిత విద్య, హాస్టల్ వసతి ఖర్చులు మొత్తం సంస్థ భరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ ముద్దసాని రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి



వేములవాడ,మే,19:ప్రజాజ్యోతి వేములవాడ పట్టణంలో తెలం గాణ తల్లి విగ్రహం నుండి నూక లమర్రి వరకు వెళ్లే మెయిన్ రోడ్ 25 వ వార్డు 26వ వార్డుల నుండి వెళ్లే రోడ్డు మార్గంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలుపోవుచున్నందున తెలం గాణ తల్లి విగ్రహం నుండి పెద్దమ్మ వరకు స్పీడ్ బ్రేకర్లు వే యించాలని రోడ్లు భవనాల శాఖ ఈవినతి పత్రము ఇవ్వడం జరి గింది ఈకార్యక్రమంలో బిజెపి నాయకు లుమామిళ్లలక్ష్మీరాజము రేగుల శ్రీకాంత్ తదితరులు పా ల్గొన్నారు

## దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కు దరఖాస్తులకు ఆహ్వానం...

– ప్రిన్సిపాల్ ఏ. శ్రీలత



గంభీరావుపేట మే 19 (ప్రజా జ్యోతి) గంభిరావుపేట మండలం తెలంగాణ ఆదర్శ పాఠశాల దమ్మన్నపేట లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ప్రవేశం పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ ఏ. శ్రీలత మంగళవారం తెలిపారు. ఎంపీసీ – 40 సీట్లు, బైపిసి – 40 సీట్లు , సిఇసి – 40 సీట్లు , ఏసీ – 40 సీట్లు ,దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ : 25 మే 2026దరఖాస్తు ఫీజు: ఉచితం అని,ఇంటర్ మొదటి సంవత్సరం లో ప్రవేశం పొందే బాలికలకు హాస్టల్ వసతి కలదు అని కావలసినవారుదరఖాస్తు చేయడానికి :https://tgms.Telangana.gov.in/tgms.ఇట్టి అవకాశాన్ని మండలం లోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ కోరారు.

## చెక్ పోస్ట్ ను పరిశీలించిన తహసిల్దార్



**చొప్పదండి,మే 19 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలంలోని రైస్ మిల్లర్లకు లారీలను పంపడానికి తీగలగుట్టపల్లి లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తహసీల్దార్ పి.నవీన్ కుమార్ మంగళవారం పరిశీలించారు. లారీలను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు తగిన సూచనలు చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు టి. త్రిపాల్ సింగ్, ఎండి రహీం, జి పి ఓ లు వీరేందర్, శ్రీనివాస్, రమేష్, తిరుపతి, రాజకుమార్ ,జెట్టి శ్రీనివాస్, రవాణా శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ శ్రీనివాస్ కలిసి న రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్



**వేములవాడ,మే,19:ప్రజాజ్యోతి.** వేములవాడ శాసనసభ్యులు ప్ర భుత్వ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన వేములవాడ రూ రల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోయినేని కరుణాకర్ నాపైన న మ్మకం ఉంచి నన్ను నియమించి నందుకు కాంగ్రెస్ పార్టీ బలో పే తం కోసం అహర్నిశ లు కృషి చేస్తూ అన్ని విధాల కాంగ్రెస్ వర్గా లను కార్యకర్తలు నాయ కులను కార్యకర్తలను కలుపుకొని పోయి రాబోయే రోజుల్లో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడా నికి నావంతుగాఅన్ని విధాలుగా కృషి చేస్తానని కాంగ్రెస్ నాయకు లకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసారు కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రా జు వకుళ భరణం శ్రీనివాస్ కాం గ్రెస్ సోయినేని లహరి వెలిచాల మల్లేశం బత్తిని ఎల్లగౌడ్ తదితరు లు పాల్గొన్నారు.

# ఫేక్ ఐడీలతో దొంగల ముఠాల సంచారం

**పీఎంజే దోపిడీతో హోటళ్లపై పోలీసుల ప్రత్యేక నిఘా**

**కస్టమర్ల వివరాలను ముందే క్షుణ్ణంగా పరిశీలించాలి**

**నకిలీ ఐడీలతో చెక్ఇన్ చేస్తే కేసులు ఖాయం**

**అనుమానితులకు ఆశ్రయం ఇస్తే చర్యలు తప్పవు**

**హోటల్,లాడ్జీల యాజమాన్యాలకు సీపీ హెచ్చరిక**



**కరీంనగర్ క్రైం,మే 18,ప్రజాజ్యోతి:** కరీంనగర్ నగరంలో ఇటీవల చోటుచేసుకున్న పీఎంజే జ్యువెలరీ భారీ దోపిడీ ఘటన నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్ అప్రమత్తమైంది.నగరంలోని హోటళ్లు,లాడ్జీల యాజమాన్యాలు తప్పనిసరిగా కస్టమర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు.మంగళవారం అస్త్ర కన్వెన్షన్ హాల్‌లో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని హోటళ్లు,లాడ్జీల యజమానులతో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సమావేశం నిర్వహించారు.అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాలు నకిలీ ఆధార్ కార్డులు,తప్పుడు ఫోన్ నంబర్లు, ఫేక్ చిరునామాలతో హోటళ్లలో నెలల తరబడి బస చేస్తూ రెక్కీ నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో బయటపడిందన్నారు.హోటళ్లలో రూములు కేటాయించే ముందు ప్రభుత్వ గుర్తింపు కార్డులను పూర్తిగా పరిశీలించాలని,కేవలం ఆధార్ కార్డు ఆధారంగా నమ్మొద్దని సూచించారు.మొబైల్ నంబర్లను క్రాస్ చెక్ చేయడం,విదేశీయుల వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయడం తప్పనిసరి అన్నారు.ప్రతి హోటల్‌లో హై రిజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కనీసం 90 రోజుల ఫుటేజీ భద్రపరచాలని,గెస్ట్ రిజిస్టర్, ఐడీ ప్రూఫ్స్,వాహనాల వివరాలు డిజిటల్ రూపంలో నిర్వహించాలని సూచించారు.లగేజీ లేకుండా రూమ్ తీసుకునేవారు, అనుమానాస్పద బ్యాగులతో తిరిగేవారు, సీసీ కెమెరాల నుంచి తప్పించుకునే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు.నిబంధనలు ఉల్లంఘించి నిందితులకు ఆశ్రయం కల్పించినా, పోలీసు తనిఖీలకు సహకరించకపోయినా సంబంధిత హోటల్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఇక నగరవ్యాప్తంగా 'నాకా బందీ', 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్లు ముమ్మరం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రధాన కూడళ్లు, సరిహద్దు ప్రాంతాలు, శివారు కాలనీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జ్యువెలరీ షాపులు, ఫైనాన్స్ సంస్థల వద్ద ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల సమాచారం వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు అందించాలని సీపీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు,సృజన్ రెడ్డి, తిరుమల్ ,హోటల్, లాడ్జీల యాజమాన్యాలు పాల్గొన్నారు.



## వేములవాడ మున్సిపల్ పరిధిలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



**వేములవాడ,మే,19:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో 99 రో జుల ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగాకౌమారబాలికల హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ నువేములవాడ మున్సిపల్ పరిధి లోని బస్తీ దవాఖానాలో కమిషనర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో 15-18 సంవత్స రాల కౌమార బాలికలకు హెల్త్ స్క్రీనింగ్ లో అనీమియా, డయా బెటిక్ మరియు బి ఏం ఐ వంటి టెస్టులు చేయడం జరిగింది. ఈకార్యక్రమ ంలోఎక్కువమొత్తంలోబాలికలుహాజ రుఅం య్యటెస్టులు చేయించుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమముకు మున్సిపల్ కమిషనర్ జి లోకేష్ మెప్మా ఏ ఓ ఫసత్అలీబేగ్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆ ఫీసర్ నయీం సీడీపీఓ సౌందర్య టీ ఎంసీ భూలక్ష్మి బస్తీ దవాఖాన డాక్టర్లు,సిబ్బంది , ఏ ఎన్ ఎం లు మెప్మా సి ఎల్ ఆర్ పీ ఏస్ ,ఆర్ పి లు పాల్గొనడం జరిగింది.



## హరిదాస్ నగర్ లో బడిబాట....



**. ఎల్లారెడ్డిపేట మే 19( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలో హరిదాస్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిర్రం నాగరాజు మాజీ జెడ్పిటిసి చీటి లక్ష్మణరావు ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, శ్రీనివాస్ , కృష్ణ హరి ,ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి యువతరం సుందరయ్య మార్గాన్ని అనుసరించాలి

**సుందరయ్య పోరాట స్ఫూర్తితో మతోన్మాదం పై పోరాడాలి**
**సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు టి స్కైలాబ్ బాబు**



కొనరావుపేట, మే.19(ప్రజా జ్యోతి) సిపిఐ(ఎం) కొనరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, 41వ వర్ధంతి సభను మంగళవారం కొనరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజీ విమల, అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు , మాట్లాడుతూ, దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి పుచ్చలపల్లి సుందరయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలన, వెట్టి చాకిరి, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సుందరయ్య సమర్థ నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ప్రజల కోసం నిరంతరం పోరాడిన సుందరయ్య జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమని, ఆయన అనుసరించిన నిబద్ధత, త్యాగం, నిజాయితీ, ప్రజాసేవా మార్గాన్ని ప్రతి ప్రజాప్రతినిధి అనుసరించాలని కోరారు. భూమి కోసం, భుక్తి కోసం, బానిసత్వ విముక్తి కోసం సుందరయ్య నడిపిన వర్గపోరాటాలు నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతూ ప్రభుత్వ వ్యవస్థల్లో కూడా మతాన్ని చొప్పించే ప్రమాదకర విధానాలు అమలు చేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలతో సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్న పాలకులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలు మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. సుందరయ్య పోరాట పంథానే కమ్యూనిస్టు ఉద్యమాలకు దిక్సూచి అని పేర్కొంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాబోయే రోజుల్లో గ్రామాల స్థాయిలో విస్తృత ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, సిపిఎం నాయకులు రేణుక షబ్బీర్ తిరుపతి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ వర్చువల్ మీటింగ్ విజయవంతం

**-జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి**
**- ఎ. సురేష్**
**- హాజరైన 255 మందికి పైగా విద్యార్థులు**



**పెద్దపల్లి, ప్రతినిధి మే - 19 ప్రజా జ్యోతి:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నిర్వహించిన స్కిల్ డెవలప్‌మెంట్ వర్చువల్ మీటింగ్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయినట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్చువల్ మీటింగ్ కార్యక్రమానికి కళాశాల నుండి 255 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారని, ?ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అవసరమైన వివిధ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ కోర్సుల గురించి పూర్తి అవగాహన కల్పించారు. వీటితో పాటు దేశ సేవలో భాగస్వామ్యం అయ్యేందుకు వీలుగా అగ్నివీర్ నియామకాలు, ఆర్మ్‌డ్ ఫోర్సెస్, పారా మిలిటరీ ఫోర్సెస్‌లో ఉన్న వివిధ కెరీర్ అవకాశాలు, ఉద్యోగాల గురించి విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, వైస్ ప్రిన్సిపాల్, ట్రైనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చందపల్లిలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం

**- ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన**



పెద్దపల్లి ప్రతినిధి, మే19 ప్రజా జ్యోతి: మండలంలోని చందపల్లి గ్రామంలో మంగళవారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే మార్గాలపై వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ యూరియా వంటి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల సారాన్ని పెంచే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వి. రత్నాకర్ మాట్లాడుతూ శాస్త్రీయ సాగు విధానాలను పాటించడం ద్వారా అనవసరపు ఖర్చులను తగ్గించుకోవచ్చని, తక్కువ పెట్టుబడితోనే అధిక దిగుబడి సాధించవచ్చని వివరించారు. అలాగే కొత్త రకం విత్తనాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగంపై అవగాహన పెంపొందించుకునేందుకు రైతులు తరచుగా ఆదర్శ పొలాలను సందర్శించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి టి. వినయ్‌తో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రైతులు తమ సాగు సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకెళ్లగా, వారు సందేహాలను నివృత్తి చేశారు.

# రాజన్న కోడెలకు పశుగ్రాశం అందజేత.



కొనరావుపేట, మే.19(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన యాదర వేణి మహేష్, 50 కట్టల పశుగ్రాసం చిర్రవేణి శ్రీనాథ్, 50 కట్టలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెలకు పశుగ్రాసాన్ని మంగళవారం అందజేశారు. తన సొంత ఖర్చుతో పశుగ్రాసాన్ని ట్రాక్టర్ ల ద్వారా వేములవాడ తరలించి ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. గోసంరక్షణ రైతుకు మనగడ సమాజ సేవలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా



**బోయినిపల్లి,మే19 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండలం మంగళవారం పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన చిన్నారి రంగు శ్రీ హర్షిణి. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలోని రంగు నరేష్ లావణ్య కుమార్తె రంగు శ్రీ హర్షిణి జన్మదినం పురస్కరించుకొని తన స్నేహితులతో కలిసి వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో మహేష్, రామ్, మాయంభి , మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్లో మొక్కలు నాటిన శ్రీ హర్షిని
## - పుట్టినరోజు వేడుకలు ఘనంగా



**బోయినిపల్లి,మే 19 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండలం మంగళవారం పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన చిన్నారి రంగు శ్రీ హర్షిణి. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలోని రంగు నరేష్ లావణ్య కుమార్తె రంగు శ్రీ హర్షిణి జన్మదినం పురస్కరించుకొని తన స్నేహితులతో కలిసి వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో మహేష్, రామ్, మాయంభి , మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శ, సహాయం....



ఎల్లారెడ్డిపేట మే 19( ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డి పేట మండలం లో దుమల గ్రామానికి చెందిన పాముల భాస్కర్ ఆటో డ్రైవర్ అప్పుల బాధ తో ఆత్మహత్య చేసుకున్న ఆ కుటుంబాన్ని మంగళవారము తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు పరామర్శించి సహాయాన్ని అందించారు. ప్రభుత్వము ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని టిఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. ప్రజా సేవ చేయాలని కవితక్క పిలుపుమేరకు గ్రామాల్లో ప్రజా సేవ చేయడానికి ముందుకు వస్తున్నట్టుగా టిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్, భాస్కర్, మజీద్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ప్రజా సేవలో ముందుండాలని లక్ష్యంతో నిరుపేద ఆటో కార్మికులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా ఆ కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఆటో కార్మికులను ఆదుకుంటామని ప్రభుత్వం ప్రతిపక్షాలు హామీ ఇవ్వడం జరుగుతుందని హామీ ల ప్రకారం ఆదుకోవాలని అన్నారు . తండ్రి బాల మల్లు మృతిచెందగా దినకర్మ రోజున పాములభాస్కర్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని తల్లి ఎల్లవ్వ భార్యా చిన్నారులు కూతుళ్లు భవిష్యత్ ,ఆధ్యా, కొడుకు సాత్రమాట్లు పరామర్శించారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రమేష్ ,మోహన్, బద్రీనాథ్, దేవరాజ్ ,జోసఫ్ ,సుధాకర్ రెడ్డి ,ఆంజనేయులు, మర్దనపేట సత్తయ్య గౌడ్ హామీది ఆటో కార్మిక ఆరోగ్య సంతోష్, కదిరే రవి , దేవయ్య పాముల సతీష్ సాగర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్

**– సర్పంచి రజిత**



ఎల్లారెడ్డిపేట మే 18( ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డి పేట మం డలంలోని సేవాలాల్ తండా గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్నటువంటి ఉపాధి హామీ పథకం లో భాగంగా ఉపాధి హామీ కూలీలకు పనిచేస్తున్న చోట గ్రామ సర్పంచి భూక్య రజిత మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండ ,వడదెబ్బ తాకకుండా జాగ్రత్త వహించాలని కోరారు. సర్పంచ్ భూక్య రజిత ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తీవ్రమైన ఎండ ఉన్నందున సకాలంలో త్వరగా పని ముగించుకోవాలని గ్రామ సర్పంచ్ అన్నారు . ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహులు కూలీలు ఉప సర్పంచ్ శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులు సిత్య నాయక్ ,బాపురావు పాల్గొన్నారు.

# దళిత మహిళలను ఎల్లమ్మ తల్లి గుడిలోకి రానివ్వని వారిపై .ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.

**–ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య డిమాండ్.**



కాల్వ శ్రీరాంపూర్ మే 19 ప్రజా జ్యోతి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో .ఎల్లమ్మ దేవత బోనాలకు .ఎస్సీ మహిళలను గుడిలోనికి రానివ్వకపోవడం కులాలను రెచ్చగొట్టే కుట్ర అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపన్న. మంగళవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. గుడి కట్టేది డప్పు కొట్టేది అన్ని చేసేది దళితులే. అది మరిచిపోయి. అట్లాంటిది గుడిలోకి రానివ్వకపోవడం ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుడిలోకి రానివ్వని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని. లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఈయన వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యుడు కొంకటి లింగమూర్తి. మాదిగ మహా శక్తి నాయకు లు. కుక్క అశోక్. బొంపల్లి మహేష్ బాబు. కుంట శ్రీకాంత్. కల్లేపల్లి సాగర్ . తదితరులు ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**2026-27 సంవత్సరానికి 1150 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం**
**370 ఎకరాలకు రైతులు ముందుకు వచ్చి డీడీలు చెల్లింపు**
**వచ్చే ఖరీఫ్ నాటికి మొక్కల సరఫరా, డ్రిప్ పనులు పూర్తి చేయాలి**



పెద్దపల్లి, ప్రతినిధి మే-19 ప్రజా జ్యోతి; జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు ఉద్యాన శాఖ లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీలో ఉద్యాన శాఖ, ఆయిల్ పామ్ అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 2026-27 సంవత్సరానికి జిల్లాకు 1150 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం నిర్దేశించామని ఇప్పటివరకు 370 ఎకరాలకు రైతులు ముందుకు వచ్చి డీడీలు చెల్లించారని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి డీడీలు సేకరించడంతో పాటు మొక్కల సరఫరా, డ్రిప్ ఇరిగేషన్ పనులు వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖలో అమలవుతున్న ఇతర పథకాల లక్ష్యాలను కూడా సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో కూరగాయలు, పండ్ల తోటల సాగును ప్రోత్సహించి రైతులకు అధిక ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిహెచ్ఎస్వో జగన్మోహన్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధర్మారం,మే19(ప్రజాజ్యోతి ):ధర్మారం మండలంలోని కొత్తూరు గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్ ప్రారంభించారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనల మేరకు ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌లో ఉన్న కొనుగోలు కేంద్రం దూరంగా ఉండటంతో పరిసర గ్రామాల రైతులు ఇబ్బందులు పడుతున్నారని,రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్తూరు గ్రామంలో ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు గ్రామ సర్పంచ్ భూక్యా సంగీత ఆంజనేయులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొత్త నర్సింహులు,బోట్లవనపర్తి, నర్సింహులపల్లి,బంజేరుపల్లి తండా గ్రామాల సర్పంచ్‌లు రంజిత్ యాదవ్,ఆవుల మల్లయ్య,వాగ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ధర్మారం, మే19 (ప్రజాజ్యోతి న్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు150 మందికి పైగా రోగులను నిపుణులైన వైద్యులు పరీక్షించి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అవసరమైన రోగులను కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించి ఆధునిక చికిత్స అందిస్తామని వెల్లడించారు. గ్రామ సర్పంచ్ మంద శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్, శ్రీకాంత్, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంగపేట చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కరీంనగర్ కమీషనర్ గౌస్ ఆలం



గంగాధర మే 19: (ప్రజా జ్యోతి): బక్రీద్ పండుగ సమీపిస్తున్న తరుణంలో అక్రమంగా ఆవులు, గోవులు మరియు ఇతర నిషేధిత జంతువుల తరలింపును అరికట్టేందుకు గంగాధర మండలంలోని మంగపేట వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను గౌస్ ఆలం మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద చేపడుతున్న తనిఖీలను కమిషనర్ సమీక్షించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని అక్రమ రవాణా ద్వారా ఆవులు, గోవులు మరియు ఇతర నిషేధిత జంతువులను మాంసం విక్రయ కేంద్రాలకు తరలించే అవకాశాలు ఉన్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, సరిహద్దు ప్రాంతాలు, గ్రామీణ మార్గాలపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి కమిషనర్ పలు కీలక సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా పశువులను తరలించే వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా జంతువుల రవాణా జరిగితే వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, చెక్‌పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు, లైటింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అనుమానాస్పద వాహనాల కదలికలపై నిఘా కొనసాగించాలని ఆదేశించారు. జంతు అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని కమిషనర్ గౌస్ ఆలం పేర్కొన్నారు. అనుమానాస్పదంగా పశువులను తరలిస్తున్న వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సై వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి; ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్



కొత్తపల్లి కరీంనగర్ రూరల్ / మే 19,( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యాశాఖ పూర్తిస్థాయిలో గాడి తప్పిందని విచ్చలవిడిగా ప్రవేట్ విద్యాసంస్థలను అకాడమీలను కళాశాలలను నిబంధనలకు విరుద్ధంగా నెలకొల్పుతూ విద్యార్థుల జీవితాలతో కళాశాలలు పాఠశాలలు అకాడమీలు చెలగాటమాడుతున్నాయని తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా పర్మిషన్లు నిబంధనలకు విరుద్ధంగా ఇస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా సంవత్సరం వచ్చే నెల నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రైవేట్ విద్యాసంస్థలను ముందస్తుగా తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా నడిచే పాఠశాలలను కళాశాలలను అకాడమీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు రాకేష్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట పేట వడ్లు కొనుగోలు సెంటర్ సుదర్శన....

– సింగిల్ బిడ్డా అధ్యక్షుడు గుండారం కృష్ణారెడ్డి



ఎల్లారెడ్డిపేట మే 19 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం రోజు వడ్ల కొనుగోలు సెంటర్లో ధాన్యాన్ని పరిశీలించి ధాన్యము వెంటనే తరలించాలని రైతుల ఇలాంటి ఇబ్బందులు జరగకుండా సహకరించాలని హమాలీలతో కొరత లేకుండా చూడాలని సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. ఆయన వెంట వెంకట నరసింహారెడ్డి డైరెక్టర్ తదితరులు పరిశీలించారు

## వృద్ధురాలికి చేయూత మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



వేములవాడ,మే,19:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణం లో మంగళ వారం రోజున భీంగల్ వాస్తవ్యురా లు జంబుక రాజలింగు 55 సంవత్సరాలు రాజన్న రాజన్న ఆల యానికి వచ్చి అక్కడ ఏడుస్తూ కూర్చున్న ఆమెను హోంగార్డు పద్మ గమనించి ఆవిడ వద్ద నుండి వివరాలు తీసుకుని జంబుక రాజలింగు అనే ఆవిడను వృద్ధాశ్రమానికి పంపించాలి అని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారికి సమాచారం అందించడంతో ఆవిడను వేములవాడ పట్టణ పోలీసు స్టేషనుకు తీసుకెళ్లి వారి అనుమతితో ఓబులాపురం లోని అమ్మ అనాథ శరణాలయనికి పంపించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హోం గార్డు పద్మ పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిపేట పేట వడ్లు కొనుగోలు సెంటర్ సుదర్శన

సింగిల్ విండో అధ్యక్షుడు గుండారం కృష్ణారెడ్డి....



ఎల్లారెడ్డిపేట మే 19 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం రోజు వడ్ల కొనుగోలు సెంటర్లో ధాన్యాన్ని పరిశీలించి ధాన్యము వెంటనే తరలించాలని రైతుల ఇలాంటి ఇబ్బందులు జరగకుండా సహకరించాలని హమాలీలతో కొరత లేకుండా చూడాలని సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. ఆయన వెంట వెంకట నరసింహారెడ్డి డైరెక్టర్ తదితరులు పరిశీలించారు

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయండి..

**– అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రక్రియ పూర్తి చేయాలి..**

**– కలెక్టర్ చిత్రా మిశ్రా**






**కరీంనగర్ బ్యూరో, మే 19 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, మిల్లులకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరలించిన ధాన్యం మిల్లుల్లో కూడా సత్వరమే అన్లోడింగ్ జరగాలని స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై పౌరసరఫరాల అధికారులు, తహసీల్దార్లు, మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు నుంచి మిల్లుల్లో అన్లోడింగ్ వరకు ప్రతి దశలో వేగం పెంచాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి ఆర్డిఓకే మహేశ్వర్ జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు పౌరసరఫరాల డిఎం రజనీకాంత్ సహకార అధికారి రామానుజ చార్యులు డిఆర్డిఓ గీత జిల్లాస్థాయి అధికారులు తహసిల్దార్లు మిల్లర్ల సంఘం నాయకులు ట్రాన్స్పోర్ట్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు..

## గౌడ కులస్తులు20 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు.

**ఎస్సై వెంకటేష్ పత్రిక ముఖంగా వెల్లడి**




**కాల్వ శ్రీరాంపూర్ మే 19 ప్రజా జ్యోతి** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఎల్లమ్మ దేవత బోనాల పండుగ సందర్భంగా. ఎస్సి కులస్తులను ఉద్దేశపూర్వకంగా గుడిలోకి రాకుండా. అడ్డు తగిలి. కుల వివక్ష చూపించి. కులం పేరుతో దూషించిన. 20 మంది గౌడ కులస్తుపై. ఆసంపల్లి స్వరూప మంగళ వారం రోజున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. 20 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు. ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషితో పెద్దపల్లి జిల్లాలో రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ఆర్ఓబిల ఏర్పాటు దిశగా ముందడుగు

**– ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషితో జాయింట్ ఇన్స్పెక్షన్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే19 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారి నిరంతర అనుసరణతో దక్షిణ మధ్య రైల్వే అధికారులు రైల్వే లైన్ విస్తరణ--అభివృద్ధి పనుల్లో భాగంగా పలు లెవల్ క్రాసింగ్‌ల వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జ్‌లు (=ూదీ) ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో ఓదెల మండలంలోని పలు గ్రామాలు మరియు పెద్దంపేట ప్రాంతాల్లో ప్రతిపాదిత =ూదీల కోసం జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. కాజీపేట--బల్లార్షా సెక్షన్‌లోని రాజ. 28 ఉ 29 (కి. మీ 315/5-7 ఉ 314/30-32) పొట్కాపల్లి గ్రామం, రాజ. 31 ఉ 32 ఓడల గ్రామం, రాజ. 34 కొలనూర్ గ్రామం (అన్నీ ఓదెల మండలం) అలాగే రాజ. 52 పెద్దంపేట గ్రామం పరిధిలో అధికారుల బృందం స్థల పరిశీలన చేసింది. ప్రతిపాదిత అలైన్‌మెంట్‌పై గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు, రైతులకు వివరాలు తెలియజేసి, ప్రజల సూచనలు స్వీకరించారు. ఇన్స్పెక్షన్‌లో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సమ్రాట్ రాయ్, రైల్వే భూ సేకరణ నిపుణులు పి. దేవరాజు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గంగయ్య, ఓదెల తహసీల్దార్ ధీరజ్, సుల్తానాబాద్ మరియు రామగుండం తహసీల్దార్లు, =ఒడీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, రైతులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా, ప్రమాదాలు నివారించే దిశగా =ూదిలు కీలకంగా ఉపయోగపడతాయని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తికాగానే గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌలభ్యం గణనీయంగా మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఎల్లారెడ్డిపేట సత్యంగా సదనంలో శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞం

**-బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపెల్లి మహేశ్వర శర్మ ప్రవచనాలు**



**ఎల్లారెడ్డిపేట మే 19 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిసాన్ దాస్ ఎల్లారెడ్డిపేట సత్యంగా సదనంలో పురుషోత్తమ మాసం సందర్భంగా బుధవారము జేష్ట శుక్ల చవితి నుండి ఈ నెల 20 నుండి జేష్ఠ శుక్ల ద్వాదశి 28 వరకు శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞము నిర్వహించనున్నట్లు సత్యంగా సదనం శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజులు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బ్రహ్మచారి శ్రీ లక్ష్మారెడ్డి గారు తెలిపారు . ఉదయము ఆరు గంటల నుండి తొమ్మిది గంటల వరకు గణపతి హోమం రుద్ర హోమం జరుగునని ప్రతి రోజు రుద్రాభిషేకము అర్చన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా శ్రీ శృంగేరి శారద పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గారి పెల్లి మహేశ్వర్ మా భక్తులకు ప్రవచనాలు బోధిస్తారని ,ప్రతిరోజు ఉదయము 9:00 నుండి 12:00 వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు ప్రవచరాలను వివరించనన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తకోటికి అన్నప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు . బ్రహ్మశ్రీ గోవింద సరస్వతి గోవిందరాజుల ఆశీస్సులతో 1962 సదనం ద్వారా 60 సంవత్సరాల 108 భక్త సంఘాల నెలకొల్పినట్లు వివరించారు . ఈ సందర్భంగా మహర్షి మహాభారత జ్ఞాన యజ్ఞం కరపత్రాన్ని సరస్వతి గోవిందరాజుగా చాట్ టేబుల్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా ,సంఘం ప్రతినిధి నగుపోతు లక్ష్మీనారాయణ గుప్తా, రామ్ రెడ్డి ,అంజమ్మ బండారి బాల్రెడ్డి, మేఘ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిడ్డు మానేరు డ్యామ్ నుండి అక్రమంగా మట్టి తరలింపు

**– దండిగా జేబులు నింపుకుంటున్న జెసిబి యజమాన్యం ట్రాక్టర్ యజమాన్యం**

**బోయినిపల్లి,మే 19 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామం శనివారం తెల్లవారుజామున,మిడ్ మానేరు రిజర్వాయర్, కొదురుపాక నందు అక్రమంగా మట్టి తవ్వకం మరియు రవాణా జరుగుతున్న సమాచారం మేరకు మిడ్ మానేరు రిజర్వాయర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గన్నా రాకేష్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో డ్యాంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఒక జేసీబీ సహాయంతో నాలుగు ట్రాక్టర్లలో మట్టిని అక్రమంగా నింపి తరలిస్తున్నట్లు గుర్తించారు. వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గన్నా రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒక జేసీబీ, నాలుగు ట్రాక్టర్లపై మరియు వాటి డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్ తెలిపారు.





# ధాన్యం తరలింపునకు లారీల సంఖ్యను పెంచాలి!

## – కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే



**ఇల్లంతకుంట మే 19 ( ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని త్వరితగతిన తరలించేందుకు రవాణా కాంట్రాక్టర్లు లారీల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే, ఇతర జిల్లా అధికారులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రానికి ధాన్యం ఎంత వచ్చింది, ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారనే వివరాలను అధికారులను అడిగి ఆరా తీశారు. కొనుగోలు పూర్తి చేసి తరలింపునకు సిద్ధంగా ఉన్న ధాన్యం సంచుల కోసం మరిన్ని వాహనాలను సమకూర్చాలని రవాణా కాంట్రాక్టర్లను ఆదేశిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రైస్ మిల్లులో కలెక్టర్, ఎస్పీ తనిఖీ అనంతరం ఇల్లంతకుంట మండలం చింతలకుంటపల్లె గ్రామంలోని శ్రీ లక్ష్మీసాయి రైస్ ఇండస్ట్రీస్‌ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే అధికారులతో కలిసి తనిఖీ చేశారు. మిల్లుకు కేటాయించిన ధాన్యం లక్ష్యం ఎంత, ఇప్పటివరకు ఎంత అన్‌లోడ్ చేశారు, ఏయే మండలాల నుంచి ఇక్కడికి ధాన్యం వస్తోందనే అంశాలపై యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. మిల్లుల వద్ద లారీలు నిలిచిపోకుండా ఉండేందుకు హమాలీల సంఖ్యను పెంచాలని, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) లక్ష్మీనారాయణ, జిల్లా పౌరసరఫరాల అధికారి (డీసీఎస్ఓ) బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి (డీసీఓ) రామకృష్ణ, తహసీల్దార్ సురేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శశికళ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు

–విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

–ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలి

– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

–ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలిలో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల కింద నైపుణ్యాభివృద్ధిపై ఐడీఓసీలో అవగాహన సదస్సు



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -19 (ప్రజాజ్యోతి)** నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు? అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మే 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ద ేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద సమ్మర్ క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు. విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానస ిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించ ారు. ఉన్నత చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు. పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆద్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని.. స్వయం యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. జిల్లాలోని వివిధ శిక్షణ సంస్థలు ఏడాది అంతా యువతకు శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. నర్సింగ్ పూర్తి చేసి.. విదేశాల భాష, నైపుణ్యాల్లో పట్టు ఉన్న వారికి టామ్ కామ్ ఆద్వర్యంలో వివిధ దేశాల్లో ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లా నుంచి ఇప్పటిదాకా 45 మందికి విదేశాల్లో కొలువులు వచ్చాయని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉపాధిని పొంది తమ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.




# సామాన్యుడి నడ్డి విరుస్తున్న పెట్రో, డిజిల్ ధరలు

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్,మే 19 (ప్రజాజ్యోతి )** కేంద్ర ప్రభుత్వం వరుసగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. నాలుగు రోజుల్లోనే లీటరుకు రూ. 4 చొప్పున ధరలు పెంచడం ప్రజల నడ్డి విరిచే చర్య అని ఆయన విమర్శించారు. పెంచిన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం మాటల గారడీతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ధారాదత్తం చేస్తూ, సామాన్య ప్రజలపై పన్నుల భారం మోపుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలను ఒకేసారి పెంచితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని భావించి విడతల వారీగా ధరలు పెంచుతున్నారని ఆయన అన్నారు. ప్రజలు ఈ కుట్రను గమనించాలని, సమయం వచ్చినప్పుడు బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ధరల పెరుగుదలను వెంటనే ఆపకపోతే కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసి ఖాళీ ఖజానాను అప్పగించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా ధరలు పెంచకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నీట్ పరీక్షా పత్రం లీక్ వ్యవహారంపై కూడా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 26 లక్షల మంది, రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని, ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. బీజేపీ నాయకులు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో అన్నీ లీకులేనని విమర్శించిన బీజేపీ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగడ్బందీగా పోటీ పరీక్షలు నిర్వహించి 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో తాజొద్దీన్, పిట్టల రవీందర్, కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, గంట శ్రీనివాస్, జగన్ రెడ్డి, పర్వతం మల్లేశం, వరాల నర్సింగం, నాయకులు చాడగొండ బుచ్చిరెడ్డి, టెల భూమయ్య, సరిల్ల ప్రసాద్, బాలరాజు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, మ్యాకల నర్సయ్య, బత్తిని చంద్రయ్య, సుదర్శన్, మాసుం ఖాన్, శ్రీధర్ రెడ్డి, షెహెన్షా భారీ, బషీర్, ఖలీల్, జమీల్, హనీఫ్, సాయిరాం పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి. ముగ్గురు పోసిన సర్పంచ్ బంగారు రమేష్.



**కాల్వ శ్రీరాంపూర్ మే 19 ప్రజా జ్యోతి** కాలువశ్రీరాం పూర్ మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ ఆవరణలో మర ుగుదొడ్ల నిర్మాణానికి సర్పం చ్ బంగారు రమేష్ మంగళవారం రోజున ముగ్గ లుపోసిపనులు ప్రారంభించారు. ఉప సర్పంచ్ గోలి సుధాకర్ పాల్గొన్నారు.

# మండల టాపర్‌కు ఘన సన్మానం

**జమ్మికుంటలో పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో అభినందన సభ**



జమ్మికుంట, మే 19(ప్రజాజ్యోతి): ఎస్సెస్సీ--2026 పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మండల టాపర్‌గా నిలిచిన టీజీఎంఆర్ఎస్ జమ్మికుంట గర్ల్స్--1 విద్యార్థిని జి. సుష్మ స్వరాజ్‌కు ఘన సన్మానం నిర్వహించారు. అలాగే 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కూడా పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులకు సన్మానాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే అత్యున్నత ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. సుష్మ స్వరాజ్ సాధించిన ప్రతిభ మండలానికి గర్వకారణమని కొనియాడారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకమని తెలిపారు. పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అభిన ందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానం అందుకున్న అనంతరం సుష్మ స్వరాజ్ ఆనందం వ్యక్తం చేస్తూ తన విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాలి పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



తంగళ్ళపల్లి మే19(ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండలంలో తహసీల్దార్,ఎంపీడీవో పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రజలకు పరిపాలనా సేవల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తంగళ్లపల్లి మండల సర్పంచుల ఫోరం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టర్‌ను కలిసి మండలంలో నెలకొన్న సమస్యలను వినిపిస్తూ వినతిపత్రం సమర్పించారు. మండలంలో ముఖ్య అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రజల పనులు ఆలస్యం అవుతున్నాయని, రెవెన్యూ మరియు అభివృద్ధి కార్యక్రమాలు సక్రమం గా సాగడంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని సర్పంచులు తెలిపారు. ముఖ్యంగా పింఛన్లు,ధరణి సమస్యలు,గ్రామాభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలులో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే తహసీల్దార్,ఎంపీడీవో పోస్టులను భర్తీ చేసి మండల ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూర్మాని రాజశేఖర్ రెడ్డి,ప్రతినిధులు,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపు.అన్‌లోడింగ్‌లో మరింత వేగం పెంచాలి

- ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలను సరిపడా సమకూర్చాలి
- ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి
- కొనుగోలు కేంద్రాలు, గోదాముల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే-19 (ప్రజాజ్యోతి) కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు.. రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం తరలింపు, అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులు, హమాలీలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై మంగళవారం ఉదయం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలను ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు సమకూర్చాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్‌లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.

ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలు అలాగే అన్ లోడింగ్ చేసే మిల్లులు, గోదాముల్లో హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఇంకా జిల్లాలో ఉన్న గోదాములను ధాన్యం అన్ లోడింగ్ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని డీఆర్డీఓ, డీసీఓ, ఏవో మెప్మా, ఇతర అధికారులను ఆదేశించారు. ఆయా మండలాలకు చెందిన సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.

# అరవింద్ వ్యాఖ్యలు బాధ్యతారాహితం:

## - బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



కరీంనగర్ టౌన్,మే 20( ప్రజాజ్యోతి ) నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మండిపడ్డారు. రాజకీయ విమర్శలు ప్రజా సమస్యలపై ఉండాలని, రాజ్యాంగ హోదాల్లో ఉన్న నాయకులపై ఆధారాలు లేని వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. మంగళవారం అశోక్ నగర్‌లోని తన నివాసం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎంపీ అరవింద్‌పై బీజేపీ అధిష్టానం వెంటనే కఠిన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును తీసుకుంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు సహించబోవని హెచ్చరించారు. 2034 వరకు రేవంత్ రెడ్డియే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని పేర్కొంటూ, రాజకీయాల్లో చిల్లర వ్యాఖ్యలు మానుకోవాలని అరవింద్‌కు సూచించారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైంది కాదన్నారు. రేవంత్ రెడ్డి గారిపై ఆరోపణలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ పేరును రాజకీయ వివాదాల్లోకి లాగడం బాధ్యతాయుత రాజకీయాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. అలాంటి వ్యాఖ్యలను బీజేపీ అధిష్టానం సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో నుంచి వచ్చిన నాయకులకే బీజేపీలో కీలక పదవులు ఇచ్చిన సందర్భాలను గుర్తు చేస్తూ, పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి, అస్సాం సీఎం హేమంత బిశ్వ శర్మ ఏ పార్టీల నుంచి వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.

ధర్మపురి శ్రీనివాస్ రాజకీయ వారసత్వంతోనే అరవింద్ ఎదిగారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాలను మరవడం సరికాదన్నారు. రెండుసార్లు ఎంపీగా అవకాశం దక్కిన తర్వాత నిజామాబాద్ అభివృద్ధికి ఏం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేయొచ్చని, కానీ వ్యక్తిగత స్థాయికి దిగజారి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఎంపీ అరవింద్ బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధిష్టానం వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా స్పందిస్తాయని బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హెచ్చరించారు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి:

## జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

## రైస్ మిల్లులకు వచ్చిన లారీలను వెంటనే అన్లోడింగ్ చేయాలి

## కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**జగిత్యాల టౌన్, మే19 (ప్రజాజ్యోతి):** రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యం లారీలను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే అన్లోడింగ్ చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత అధికారులను ఆదేశించారు. మంగళవారం మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామం, మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట, చిట్టాపూర్, రాఘవపేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం రాఘవపేట గ్రామంలోని పూజ ఇండస్ట్రీస్, విష్ణు ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను కూడా ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐపీసీ కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోళ్లు కొనసాగించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో హమాలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎక్కడా ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పూర్తి పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు సజావుగా, వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యంతో వచ్చిన లారీలు మిల్లుల వద్ద నిలిచిపోకుండా వెనువెంటనే అన్లోడ్ చేసేలా హమాలీల సంఖ్య పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్, డీటీ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది మరియు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం తగదు

## – బాపురెడ్డి ధర్నా హాస్యాస్పదం: పూండ్ర లవకుమార్ రెడ్డి

**కథలాపూర్, మే19(ప్రజాజ్యోతి):** రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం బిఆర్ఎస్ నాయకులకు తగదని కాంగ్రెస్ నాయకులు లవకుమార్ రెడ్డి మంగళవారం ఆయన మీడియాకు వెల్లడించిన ప్రకటనలో పేర్కొన్నారు. తాండ్ర్యాల ఎక్స్ రోడ్డు వద్ద నిన్న నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని బాపురెడ్డి ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందని పూండ్ర లవకుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్ర నాయకుడు లోక బాపురెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పూండ్ర లవకుమార్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన ఫ్యాక్స్ చైర్మెన్ బాధ్యత ఉన్న నాయకులు, రైతులను తప్పుదారి పట్టించేలా రోడ్డుపై బైఠాయించి మాట్లాడటం సరైన విధానం కాదని ఆయన అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, అప్పట్లో రైతుల సమస్యలపై మాట్లాడని నాయకులు ఇప్పుడు రైతుల పేరుతో రాజకీయాలు చేయడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ పదవిలో ఉన్న సమయంలో రైతుల సమస్యలను పట్టించుకోని వారు, ఇప్పుడు రైతుల పక్షాన మాట్లాడుతున్నట్లు నటించడం ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రైతుల ప్రయోజనాల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకొని ఇప్పటికైనా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పూండ్ర లవకుమార్ రెడ్డి సూచించారు.



# లోపరహిత ఓటరు జాబితాల తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**జగిత్యాల టౌన్, మే19 (ప్రజాజ్యోతి):** పారదర్శకమైన, ఖచ్చితమైన మరియు లోపరహిత ఓటరు జాబితాల తయారీకి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 2026 అక్టోబర్ ఒకటో తేదీని అర్హత తేదీగా ఆధారంగా చేసుకొని చేపట్టనున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమ షెడ్యూల్ పై అన్ని జిల్లా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ఒక ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, విధివిధానాలను వారికి కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జూన్ పదిహేను నుండి ఇరవై నాలుగు వరకు ఓటర్ల జాబితా తయారీ, సిబ్బంది శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జూన్ ఇరవై ఐదు నుండి జూలై ఇరవై నాలుగు వరకు పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని తెలిపారు. జూలై ముప్పై ఒకటిన ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని, జూలై ముప్పై ఒకటి నుండి ఆగస్టు ముప్పై వరకు దరఖాస్తులు మరియు అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ అంతా పూర్తయిన తర్వాత అక్టోబర్ ఒకటిన తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని వివరించారు. షెడ్యూల్ ప్రకారం పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులు ఇంటింటి సర్వే చేపట్టి.. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మార్పులు మరియు అనర్హులైన ఓటర్ల తొలగింపు ప్రక్రియలను నిబంధనల ప్రకారం పూర్తి చేస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా చూడాలని, ఈ సవరణ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు, అభిప్రాయాలను వ్యక్తం చేయగా, వాటిని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)బి.ఎస్.లత , జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జివాకర్ రెడ్డి, నరసింహ రావు, తహసిల్దార్ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్‌లో ఘనంగా సీఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**బీర్‌పూర్, మే19 (ప్రజా జ్యోతి):** సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఘనంగా పంపిణీ చేశారు.
మండలానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 13 లక్షల 22 వేల విలువ గల చెక్కులను ఆయన అందజేశారు. అదేవిధంగా, పెళ్లికానుకగా మండలంలోని 46 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన రూ. 46 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సలీం, ఎమ్మార్వో వహీద్, స్థానిక సర్పంచ్ అరుణ శేఖర్, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్లు నరసింహ రెడ్డి, మల్లారెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సొల్లు సురేందర్, మండల సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత, పేదల సంక్షేమమే ధ్యేయం: శంకుస్థాపనల వేడుకలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**బీర్‌పూర్, మే19 (ప్రజా జ్యోతి):** జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ బీర్‌పూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు సంక్షేమ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని కోల్వాయి గ్రామంలో రూ. 10 లక్షల చొప్పున శ్రీరామ, శ్రీ రాఘవేంద్ర మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు మరియు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం తుంగూరు గ్రామంలోని ఆర్ ఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో 33 మంది ఆడబిడ్డలకు రూ. 33 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అలాగే 16 మంది లబ్ధిదారులకు రూ. 5 లక్షల 5 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా సభ్యులు ముప్పాళ్ళ రామచంద్రరావు, సర్పంచ్ రంగు లక్ష్మణ్, పిఏసిఎస్ చైర్మన్ నవీన్ రావు, ఎంపీడీఓ భీమేష్, ఎంఆర్ఓ సుజాత, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాజగోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ: రసాయన ఎరువులు తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు వేయాలి -- ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**బీర్‌పూర్, మే 19 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తుంగూరు గ్రామంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం (తుంగూరు) పరిధిలోని రైతులకు జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పచ్చిరొట్ట విత్తనాల సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలని పిలుపునిచ్చారు. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న సన్నరకం వరి సాగుపై దృష్టి పెట్టాలని, లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు. ముఖ్యంగా భూసారాన్ని రక్షించుకోవడానికి జనుము, జిలుగు, పెసర వంటి పచ్చిరొట్ట పంటలను సాగు చేసి, నేలలో సేంద్రియ గుణాన్ని (భూసారాన్ని) పెంచుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా సభ్యులు ముప్పాళ్ళ రామచంద్రరావు, పిఏసిఎస్ చైర్మన్ నవీన్ రావు, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాజగోపాల్, వ్యవసాయ విస్తరణ అధికారి అయ్యోరీ వినోద్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, రైతులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మేడిపల్లి, మే 19 ప్రజా జ్యోతి** మేడిపల్లి మండల కేంద్రంలోని మంగళవారం పి. ఎన్. ఆర్ గార్డెన్‌లో జెడ్పీ హెచ్ఎస్ మేడిపల్లి 2000--2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పాఠశాల రోజులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మన విద్య జీవితం మధుర జ్ఞాపకాలతో నిండిన ఒక అందమైన అధ్యాయం. ఆ జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసుకుంటూ పాత మిత్రులను కలుసుకుంటూ మన పాఠశాల రోజుల అనుబంధాన్ని మరింత బలపరిచే ఉద్దేశంతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తమ జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి పాఠశాల విద్య, ఉపాధ్యాయుల కృషి ఎంతో దోహదపడిందని తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, చేపూరి నాగరాజు, కుందారపు హరే రామ్, జట్టి తిరుపతి, బండ్ర రమేష్, బలగం రాజేష్, మెట్టు శ్రీనివాస్, ఉరుమడ్ల నరేష్, గుడికందుల సురేందర్, బొడ్డుపల్లి రాజేందర్, పుల్లల వేణు, గట్ల వేణు, బొంగుని మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అందుబాటులో పచ్చిరొట్ట ఎరువులు

### రైతులు సేంద్రియ సాగుకు ముందుకు రావాలి.



**బుగ్గారం, మే 19(ప్రజాజ్యోతి ):** వ్యవసాయంలో నేల సారాన్ని పెంచి అధిక దిగుబడులు సాధించేందుకు ఉపయోగపడే పచ్చిరొట్ట ఎరువులు బుగ్గారం మండలంలోని ఆగ్రోస్, డీసీఎంఎస్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని బుగ్గారం వ్యవసాయ అధికారి అక్షిత తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. పచ్చిరొట్ట ఎరువులుగా ఉపయోగించే జీలుగు విత్తనాలు ప్రస్తుతం కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, వీటి ధర రూ. 2452.50 గా నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు ముందుగానే విత్తనాలను తీసుకుని వర్షాకాల సాగుకు సిద్ధం కావాలని కోరారు. జీలుగు వంటి పచ్చిరొట్ట పంటలను సాగు చేసి భూమిలో కలపడం వల్ల నేలలో సేంద్రియ పదార్థాలు పెరిగి, నత్రజని శాతం అధికమవుతుందని తెలిపారు. దీంతో భూమి ఆరోగ్యం మెరుగుపడి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క రాజవ్వ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సాగౌడ్, ఆగ్రోస్ ప్రతినిధి ప్రవీణ్ కుమార్, జంగ శ్రీనివాస్, సీఆర్పీలు రమ్య, స్వరూప, ఏవో అక్షిత, ఏఈఓ నవీద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి: ఎస్సై సుధీర్ రావు






**రాయికల్, మే 19 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన ఆడేపు రాజమౌళి ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా నియామకం కావడంతో మంగళవారం ఎస్సై సి హెచ్. సుధీర్ రావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి. భూమేష్ తమ కార్యాలయాలకు ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై సుధీర్ రావు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ బాధ్యతాయుతమైన పదవి అని, ప్రజలకు అన్ని విధాల మేలు జరిగేలా, న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎఫ్ఆర్ఓ టి. భూమేష్ మాట్లాడుతూ అటవీ సంపద, జంతువుల సంరక్షణ తమ బాధ్యత కాగా, ప్రజల న్యాయమైన హక్కులను కాపాడే బాధ్యత మీపై ఉందని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ సుందర్, ఏ. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అరవింద్ వ్యాఖ్యలు జగిత్యాల ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్..

నిధులు అడిగితే సీఎంను బిచ్చగాడు అంటారా? –

తీవ్రంగా ఖండిస్తున్నా!..

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో ఎంపీకి బాధ్యత లేదా?

టీ ర్ నగర్ వద్ద 6 ఎకరాల స్థలం సిద్ధం.. రాజకీయం వద్దు...

ధాన్యం, మక్కల కొనుగోలుపై కేంద్రం శ్వేతపత్రం విడుదల చేయాలి..




**జగిత్యాల ప్రతినిధి, మే19 (ప్రజాజ్యోతి):** జగిత్యాల నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జగిత్యాల మోతే రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఫెడరల్ స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులను ప్రధానమంత్రిని కోరారని, అలా అడిగితే సీఎంను 'బిచ్చగాడు' అని సంబోధిస్తారా? అని ప్రశ్నించారు. ఎంపీ అరవింద్ చేసిన ఇలాంటి అహంకారపూరిత వ్యాఖ్యలను తాము పూర్తిగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

**నిధుల కేటాయింపులో కేంద్రం వివక్ష**

గడిచిన ఐదేళ్లలో తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్రానికి +ూ రూపంలో రూ. 2 లక్షల కోట్లకు పైగా ఆదాయం వెళ్తే, కేంద్రం మాత్రం రాష్ట్రానికి ఇచ్చింది కేవలం రూ. 85 వేల కోట్లు మాత్రమేనని ఎమ్మెల్యే గణాంకాలతో వివరించారు. నియోజకవర్గానికి అవసరమైన జాతీయ రహదారులు, బ్లాక్ స్పాట్ రోడ్లు, వంతెనలు, జగన్నాథ్‌పూర్ బ్రిడ్జి నిధులు మంజూరు చేయాలని తాను ఎంపీ అరవింద్‌కు, కేంద్ర మంత్రులకు అనేక వినతులు ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని, అసమర్థత అంటే ఇది కాదా? అని నిలదీశారు.

**కేంద్రీయ విద్యాలయంపై రాజకీయం వద్దు**

చల్గల్‌లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు తాము పూర్తి చిత్తశుద్ధితో ఉన్నామని సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. విద్యాలయం ఏర్పాటులో స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఎంపీకి కూడా సమాన బాధ్యత ఉంటుందని, స్థలం కేటాయింపు విషయమై ఇరిగేషన్ శాఖ మంత్రిని కలవాల్సిన బాధ్యత ఎంపీకి లేదా అని ప్రశ్నించారు. తాము ఇప్పటికే అనేక సార్లు కలిసి 5 ఎకరాలు కేటాయించాలని వినతిపత్రం ఇచ్చామన్నారు. ప్రస్తుతం టి. ఆర్. నగర్ టీచర్స్ కాలనీ సమీపంలో జాతీయ రహదారికి కేవలం 200 మీటర్ల దూరంలో 6 ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధంగా ఉందని, స్థలం సాకుతో విద్యాలయాన్ని తరలించే కుట్రలు చేయవద్దని, విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయం చేయవద్దని హెచ్చరించారు. మామిడి మార్కెట్ కోసం వాలంతరీ భూమి 10 ఎకరాలు కేటాయిస్తే, దానిని ముస్లింలకు ఇచ్చారంటూ ఎంపీ మాట్లాడటం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం. మార్కెట్‌లో 90 శాతం మామిడి అమ్మే రైతులు, వ్యాపారులు హిందువులు కారా? నియోజకవర్గంలో అన్ని ఆలయాలకు నిధులు కేటాయించాను. నాకు కులమతాల రాజకీయం అలవాటు లేదు.

**వడ్లు, మక్కల కొనుగోలుపై కేంద్రం శ్వేతపత్రం ఇవ్వాలి..**

ప్రస్తుతం రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య వడ్లు, మక్కల కొనుగోలు అని ఎమ్మెల్యే అన్నారు. (భారత ఆహార సంస్థ) ధాన్యం సేకరణలో చేస్తున్న జాప్యం వల్లే రైతులకు కష్టాలు వస్తున్నాయన్నారు. టీడీపీ, బీజేపీ మిత్రపక్షాలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సైతం కేంద్రం మక్కలు కొనడం లేదని గుర్తుచేశారు. గడిచిన 6 నెలల్లో ద్వారా ఎంత ధాన్యం సేకరించారో కేంద్రం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ అ-రవింద్ జగిత్యాలపై నిజంగానే దృష్టి పెడితే సంతోషమేనని, ఇప్పటికైనా జాతీయ రహదారి వంతెనలు, జగన్నాథ్‌పూర్ బ్రిడ్జి, బ్లాక్ స్పాట్ రోడ్ల నిధుల మంజూరుపై దృష్టి పెట్టాలని సూచించారు. నాయకుల ప్రవర్తనను, అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, అంతిమంగా తీర్పు చెప్పేది ప్రజలేనని స్పష్టం చేశారు. ఈ ?కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వాణి శ్రీనివాస్, పీసీసీ సెక్రటరీ బండ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఏ. నాగభూషణం, గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, సీనియర్ నాయకులు గట్టు సతీష్, ముజీబ్ బాషా, అడువల లక్ష్మణ్, బాల ముకుందం, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, మహిళా కౌన్సిలర్లు పంబాల సుజాత రాము, ఏనుగుల లావణ్య రాజు, మమత రామకృష్ణారెడ్డి, గంగజల రాజ్ కుమార్, బడుగు పద్మ, కోరే జయ గంగమల్లు, బొల్లరపు స్వప్న గిరిధర్, కౌన్సిలర్లు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# యశ్వంతరావుపేటలో మహిళా సాధికారతపై అవగాహన సదస్సు

**– ఉపాధి హామీ కూలీలకు మహిళల భద్రత, హక్కులపై చైతన్యం**



**బుగ్గారం, మే 19 (ప్రజాజ్యోతి):** యశ్వంతరావు పేట గ్రామంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, హక్కులు, సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. సదస్సులో మహిళా సాధికారత సిబ్బంది "ఆడపిల్లలను రక్షించండి -- ఆడపిల్లలను చదివించండి" కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. బాలికల విద్య అవసరాన్ని తెలియజేస్తూ, చిన్నారులకు మంచి స్పర్శ -- చెడు స్పర్శలపై అవగాహన కల్పించారు. అలాగే బాలల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టంపై వివరించారు. మొబైల్ ఫోన్ల అధిక వినియోగం, సామాజిక మాధ్యమాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై కూడా కూలీలకు సూచనలు ఇచ్చారు. మహిళల రక్షణ కోసం అమల్లో ఉన్న గృహ హింస నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వాత్సల్య పథకం, చట్టబద్ధమైన దత్తత విధానాలు, మహిళల ఆర్థిక స్వావలంబనకు అందుబాటులో ఉన్న పథకాల గురించి వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు సంప్రదించాల్సిన అత్యవసర సహాయక నంబర్లపై కూడా అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం బృంద సభ్యులు స్వప్న, గౌతమి, హేమశ్రీ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, భద్రత, స్వయం సాధికారత కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదస్సులో స్థానిక సర్పంచ్, క్షేత్ర సహాయకుడు, ఉపాధి హామీ కూలీలు, మహిళా సాధికారత సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి,

**–గుల్లకోట లో కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,**



**ఎండపల్లి, మే 19, ప్రజా జ్యోతి** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలనే ఉదేశ్యంతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం రోజున ఎండపల్లి మండల కేంద్రంలోని వాయుపుత్ర రైస్ మిల్ ,అలాగే గుల్ల కోట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూలికొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని తేమ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ ,రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ధాన్యాన్ని వర్షాల నుండి రక్షించుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు మరియు మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, లోడింగ్ ,అన్‌లోడింగ్ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులను, మిల్లర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డి సి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, డి ఎస్ ఓ మనోజ్, తహసిల్దార్ అనిల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.